క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ

రామగిరి(నల్లగొండ) : తెలంగాణ గవర్నమెంట్ కాలేజెస్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సీహెచ్.గోపాల్‌రెడ్డి శుక్రవారం ఎన్జీ కళాశాలలో ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, అసోసియేషన్ సభ్యులు వైవీ ప్రసన్నకుమార్, ఏ.దుర్గాప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, బి.నాగరాజు, డాక్టర్ ఎస్.దీపిక తదితరులు పాల్గొన్నారు.

సినీనటి జమునకు నివాళి

చిట్యాల : మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సినీనటి జమునకు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమున చిత్రపటానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం మండల అధ్యక్షుడు తేరటుపల్లి హన్మంతు, వాసవి క్లబ్ అధ్యక్షుడు ప్రొద్దుటూరి శ్రీను, ప్రధానకార్యదర్శి మేడిశెట్టి ఉమాశంకర్, వనపర్తి వెంకటేశ్వర్లు, శీలా సత్యనారాయణ, బెలిదే సత్యనారాయణ, కలకుంట్ల రవి, పోలా నవీన్ పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్లు ఇవ్వాలి

నల్లగొండ టూటౌన్ : గత ఏడాది మార్చిలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో సీఎం కేసీఆర్ ప్రకటించినవిధంగా భవన నిర్మాణ రంగం కార్మికులకు మోటార్ సైకిళ్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్‌లో ఏఓకు, డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పోలె సత్యనారాయణ, సైదాచారి, ఆంజనేయులు, శ్రీనివాసచారి, లింగస్వామి పాల్గొన్నారు.

మోదీ పరీక్షా పే చర్చ వీక్షణ

నకిరేకల్ : బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని గురుకుల పాఠశాలలో ప్రధాని మోదీ పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని శుక్రవారం విద్యార్థినులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నాగచంద్రు, మిర్యాల యాదగిరి, సోమష్ పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ



క్రీడా సామగ్రి అందిస్తున్న బ్యాంకు అధికారి

నార్కట్‌పల్లి : మండలంలోని శాపల్లి గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో క్రికెట్ కిట్, వాలీబాల్, క్యారం, చెస్ క్రీడా సామగ్రిని శుక్రవారం సర్పంచ్ కర్నాటి ఉపేందర్, బ్యాంకు మేనేజర్ బోడ నరేష్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్లు వీరస్వామి, సతీష్, స్పెషల్ అసిస్టెంట్ లింగారెడ్డి, క్యాషియర్ ధనమ్మ, సిబ్బంది బాషపాక మల్లేషం ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయుడు మదనయ్య తదితరులు ఉన్నారు.

ఏఐటీయూసీ పోరాటంతోనే వేతనాల పెరుగుదల

నల్లగొండ టూటౌన్ : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొన్ని నెలలుగా చేసిన పోరాటాల ఫలితంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి కార్మికుల వేతనాలు పెరిగాయని ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలో కాంట్రాక్టు ఏజెన్సీతో జరిగిన చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రూ.6 వేల నుంచి రూ.8 వేల వరకు ఉన్న వేతనాన్ని ఇప్పుడు రూ.11వేల వరకు పెంచారని తెలిపారు. వేతనంతోపాటు కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐలు కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు. జనవరి నుంచి కార్మికులకు కొత్త వేతనాలు అందుతాయన్నారు. పి.ఎల్లమ్మ, ఆర్ భాగ్యమ్మ, జయమ్మ, మంగమ్మ, వెంకటమ్మ, యాదగిరి, దేవేందర్, అనుష, జయమ్మ, సైదాబి, సబిత, మౌలాబీ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మర్రిగూడ : మండలంలోని నామాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లక్కు అంజయ్య అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ ఉరిపక్క సరితనగేష్ శుక్రవారం అంజయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, బీమనపల్లి రాములు, లపంగి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరిస్తా

మర్రిగూడ : పూర్వ విద్యార్థిగా మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని నాంపల్లి రైతుబంధు సమితి కన్వీనర్ ఎడుదొడ్ల రవీందర్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. స్వాతంత్య్ర, రిపబ్లిక్ డే దినోత్సవాల్లో భాగంగా నిర్వహించే పోటీల్లో గెలుపొందిన వారికి ప్రతిసారి తానే బహుమతులు అందజేస్తానన్నారు. పాఠశాల ఆవరణలో స్టేజీ పైకప్పు ఏర్పాటుకు చొరవ చూపుతానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్ల యాదయ్య, ప్రధానోపాధ్యాయులు భిక్షమయ్య, మిర్యాల రఘురాములు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారానికి సన్నద్ధం



చండూరు మండలంలోని కస్తాల గ్రామంలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ యాకూబ్‌నాయక్

- ప్రతి నర్సరీలో 10 వేల మొక్కల పెంపకం
- చండూరు, గట్టుప్పల మండలాల్లో 23 నర్సరీలు
- 2 లక్షల 30 వేల మొక్కలు నాటడం లక్ష్యం

చండూరు : హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి నర్సరీలో 10 వేల మొక్కలు పెంచేవిధంగా అధికారులు చర్యలు చేపట్టారు. చండూరు, గట్టుప్పల మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో ఇప్పటికే పలు రకాల విత్తనాలను విత్తారు. ఆ నర్సరీల్లో నాటిన విత్తనాలు మొలకలు సైతం ఎత్తాయి. జూన్, జూలై నెలలో కురిసే మొదటి వర్షాలకు మొక్కలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. నర్సరీల్లో మొక్కల సంరక్షణకు వన సేవకులను నియమించారు. పెంచే ప్రతి మొక్క బతికేవిధంగా గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు బాధ్యతలను ఉన్నతాధికారులు అప్పగించారు. రానున్న హరితహారం కార్యక్రమంలో రోడ్ల వెంట నాటడం, ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేసేవిధంగా అధికారులు ప్రణాళిక తయారు చేసుకున్నారు.

చండూరు, గట్టుప్పల మండలాల్లో..

చండూరు, గట్టుప్పల మండలాల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో అధికారులు నర్సరీలను ఏర్పాటు చేశారు. ఒక్కో నర్సరీలో 10 వేల మొక్కల చొప్పున 2 లక్షల 30 మొక్కలకు విత్తనాలు విత్తారు. పండ్లు, నీడనిచ్చే మొక్కలు, ఆయుర్వేదానికి సంబంధించిన మొక్కలను ప్రధానంగా పెంచుతున్నారు. చండూరు, గట్టుప్పల మండలాల పరిధిలోని 23 నర్సరీల్లో ఏర్పాటు చేసిన మొక్కల్లో మల్లె, మందార, గన్నేరు, సీతాఫలం, అల్లనేరేడు, రణపాల(ఆయుర్వేదం) బొప్పాయి, వేప, కానుగ, చింత తదితర మొక్కలను పెంచుతున్నారు. ఇళ్లకు పంపిణీ చేసేందుకు బొప్పాయి, మునగ, నిమ్మ, దానిమ్మ, అరటి తదితర మొక్కలను పెంచుతున్నారు.

2లక్షల 30 వేల మొక్కలు టార్గెట్



చండూరు, గట్టుప్పల మండలాలకు సంబంధించి 23 గ్రామ పంచాయతీల్లో 2 లక్షల 30 వేల మొక్కలు పెంచుతున్నాం. ప్రతి మొక్కను బతికించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మొక్కల సంరక్షణకు వన సేవకులను ఏర్పాటు చేశాం. జూన్ నెలలో నాటేవిధంగా ముందస్తుగా సిద్ధమవుతున్నాం. నర్సరీలను ప్రతినిత్యం పంచాయతీ కార్యదర్శులు పరిశీలిస్తున్నారు.

–యాకూబ్‌నాయక్, ఎంపీడీఓ, చండూరు

పేదింటి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి భరోసా



కేతేపల్లిలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : పేదింటి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి పథకం కొండంత భరోసా అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం ఆయన కేతేపల్లిలో పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల వివాహాలు తల్లిదండ్రులకు భారం కాకుడదనే సదుద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఇనుపాములలో శివాలయ నిర్మాణానికి రూ.6.50 కోట్లు మంజూరు చేశామని, ఆలయాన్ని మరో చెర్వుగట్టు పుణ్యక్షేత్రంలా అభివృద్ధి చేయాలనేదే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కేతేపల్లి జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, వైస్ ఎంపీపీ పెదబొస్క మాధవి, తహసీల్దారు డి.వెంకటేశ్వర్లు, సర్పంచులు బడుగుల శ్రీనివాస్, కొండ సరిత, కట్ట శ్రవణ్, బచ్చు జానకిరాములు, ఎంపీటీసీలు ఎ.వెంకన్న, దాచేపల్లి నర్మద, బడుగుల రవీందర్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

కట్టంగూర్ : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.40లక్షలు, బాస్కర్లబాయి గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షలతో సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో విడతలవారీగా డ్రైయినేజీ, సీసీ రోడ్లు నిర్మించి గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం బాస్కర్లబాయి గ్రామానికి చెందిన గాదెపాక కృష్ణయ్య అనారోగ్యానికి గురికావడంతో పరామర్శించి రూ.20వేలు అందజేశారు. కత్తుల శంకరయ్యకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పాలడుగు హరికృష్ణ, సర్పంచ్‌లు పనస సైదులు, చిన్నపాక పరుశురాములు, మండల కోఆప్షన్ సభ్యులు జానీపాష, మండల అధ్యక్షులు ఏడుకొండలు, ఎంపీడీఓ సునిత, ఏఓ శ్రీనివాస్, ఏపీఓ కడియం రాంమోహన్, ఏపీఎం వినోద, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ఉపసర్పంచ్ కత్తుల జ్యోతి దేవేందర్, గుండమల్ల సుమలత ఎన్న వెంకట్‌రెడ్డి, పల్నాటి నరేందర్‌రెడ్డి, చీర రవికుమార్, గాదెపాక కన్నయ్య, పి. శేఖర్‌రెడ్డి ఉన్నారు.

తిప్పర్తి ఎస్‌ఐగా ప్రవీణ్



రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి ఎస్‌ఐగా వాస ప్రవీణ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సత్యనారాయణ నల్లగొండ వీఆర్‌కు బదిలీ కాగా.. వీఆర్‌లో పనిచేస్తున్న ప్రవీణ్‌ను ఆయన స్థానంలో తిప్పర్తి స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ప్రవీణ్ బాధ్యతలు స్వీకరించారు.

స్వపరిపాలన దినోత్సవం

చిట్యాల : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని చిట్యాల ఎంఈఓ నర్సింహ అన్నారు. చిట్యాలలోని లోయోలా టెక్నో స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. స్కూల్ చైర్మన్ ఎస్.ఎఫ్. సుందర్‌రాజ్, ప్రిన్సిపాల్ ఎండీ.జమీర్ రొద్దీన్, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, వెంకన్న, శ్రవణ్‌కుమార్, మధు, జానకి, లక్ష్మీ, ఉష, నర్మద, రాణి, లావణ్య, నాగలక్ష్మి పాల్గొన్నారు.

లైబ్రేరియన్‌కు సన్మానం



దుర్గా ప్రసాద్‌ను సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ ఎన్జీ కళాశాల లైబ్రేరియన్ ఏ.దుర్గాప్రసాద్ డాక్టరేట్ పొందిన సందర్భంగా కళాశాల సిబ్బంది శుక్రవారం సన్మానించారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్.సుదర్శన్‌రావు పర్యవేక్షణలో యూజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్ ఇన్ యూనివర్సిటీ లైబ్రరీస్ ఇన్ తెలంగాణ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు ఉస్మానియా యూనివర్సిటీ దుర్గాప్రసాద్‌కు డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ మునీర్, అంతటి శ్రీనివాస్, చంద్రశేఖర్, వెంపటి శ్రీనివాస్,బి.నాగరాజు, కృష్ణ కౌండిన్య, వేణు, దీపిక, ప్రసన్నకుమార్, సీతారామ్ రాథోడ్, లక్ష్మణ్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు సన్మానం

మునుగోడు : మండల కేంద్రంలోని సంజనాథ్ న్యూట్రిషన్ కేంద్రంలో వివిధ గ్రామాల్లోని ఆశ కార్యకర్తలను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం అందిస్తున్న అతి తక్కువ పారితోషికంతో గ్రామాల్లో ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న ఆశ కార్యకర్తల సేవలు మరువలేనివని కేంద్రం నిర్వాహకులు డాక్టర్ మధు అన్నారు. సంగిశెట్టి నర్సింహ, వంగూరి శ్రీనివాసులు, శేఖరాచారి, నగేష్, భవాని తదితరులు పాల్గొన్నారు.

డిక్షనరీల పంపిణీ

నాంపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు బిరుదోజు దామోదరచారి విద్యార్థులకు తెలుగు కనీస సామర్థ్యాలైన చదవడం, రాయడం వంటి కార్యక్రమాన్ని 15రోజులుగా పాఠశాలలో చేపట్టారు. ప్రతిభ కనబర్చిన ఏడుగురు విద్యార్థులకు ఉపాధ్యాయుడు తెలుగు డిక్షనరీలను ప్రధానోపాధ్యాయుడు సంజీవరావు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. కత్తి కృష్ణారెడ్డి, గురుపాదం, కర్నాటి శ్రీహరి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నార్కట్‌పల్లి : కార్మికుల భవిష్యత్ నిధి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ అదనపు కమిషనర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు. భారత కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి శివారులోని కామినేని వైద్య కళాశాలలో శుక్రవారం ఆప్కే నికట్ కార్యక్రమంలో భాగంగా గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 700 జిల్లాలో ఒకేసారి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రీవెన్స్ డే కు 109 మంది చందాదారులు, విశ్రాంత ఉద్యోగులు హాజరయ్యారని పేర్కొన్నారు. వీరిలో 69 మంది తమ సమస్యలపై ఫిర్యాదు చేశారని, 13 మంది సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించినట్లు పేర్కొన్నారు.

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



కోటయ్యగూడెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

చండూరు : మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చండూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నిక సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుచేస్తున్నామని తెలిపారు. నియోజవర్గానికి అధిక నిధులు కేటాయించి మహర్దశ తీసుకువస్తానన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణిరవికుమార్, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, కోడి వెంకన్న, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న భానుకిరణ్

నల్లగొండ టౌన్ : మార్చి 11, 12 తేదీల్లో జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ భానుకిరణ్, ప్రధాన కార్యదర్శి ఏవీ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం యూటీఎఫ్ భవన్‌లో జరిగిన యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సన్నాహక సభ సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశాలకు ఆహ్వాన సంఘం చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితోపాటు సామాజిక కార్యకర్తలు సభ్యులుగా ఉంటారన్నారు. ఫార్మా రంగంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. మందుల ధరలు తగ్గించాలని, ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కు కనీస వేతనం రూ.26,000 నిర్ణయించాలన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి దండంపెల్లి సత్తయ్య, కోట సుధాకర్, చెరిపెల్లి నిరంజన్, ఆర్ రవికుమార్, పోల రమేష్, సోమస్వామి, అనుదీప్, నరేష్, మత్స్యగిరి, సాయికిరణ్, రావుల రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో కాంగ్రెస్ స్థానం పదిలం



మాట్లాడుతున్న చెరుకు సుధాకర్

శాలిగౌరారం : పేద ప్రజల కష్టాలను తీర్చే పార్టీగా ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ స్థానం పదిలంగా ఉందని టీ పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ చెరుకు సుధాకర్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. టీ పీసీసీ అధికార ప్రతినిధి నూక కిరణ్‌యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ నాయకుడు గుడిపాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, శాలిగౌరారం, గురుజాల, మాధారంకలాన్ ఎంపీటీసీలు జోగు సైదమ్మ, నక్క శంకరమ్మ, నోముల జనార్దన్, రమేశ్, నరేశ్, మహేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

తీర్మానం రద్దు చేస్తూ ఎంపీడీఓకు లేఖ

మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామంలో చెరువు నుంచి ఒండ్రు మట్టిని తరలించేందుకు ఇటుక బట్టీల వ్యాపారులకు ఇచ్చిన గ్రామ పంచాయతీ తీర్మానం రద్దుచేస్తూ ఆ గ్రామ సర్పంచ్ తోపాటు వార్డు సభ్యులు శుక్రవారం ఎంపీడీఓ జానయ్యకు లేఖ అందించారు. చెరువు మట్టి తరలింపునకు నెల రోజుల క్రితం గ్రామ పంచాయతీ పాలకవర్గ తీర్మానం ఇవ్వగా.. దానిని వ్యతిరేకిస్తూ ఆ గ్రామ మత్స్యకార్మికులతోపాటు పలువురు రైతులు నిరసనలు వ్యక్తం చేశారు. దీంతో ఆ గ్రామ పెద్దలు జోక్యం చేసుకొని అందరినీ సమావేశపరిచి తీర్మానం రద్దుచేయించారు. సర్పంచ్ జాల వెంకన్న యాదవ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు యాదగిరి, నాయకులు మక్కెల అప్పారావు, డోకూరి వేణు, పురుషోత్తం, సూర శంకర్ పాల్గొన్నారు.

హరితహారం మొక్కల పరిశీలన

మునుగోడు : హరితహారంలో నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోయాలని ఎంపీడీఓ జానయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని చల్మెడ గ్రామంలో హరితహారం మొక్కలను ఆయన పరిశీలించి రోడ్డు వెంట ఉన్న మొక్కలకు నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున వారంలో కనీసం మూడుమార్లు ట్యాంకర్ల ద్వారా నీరు పోయాలన్నారు. అదేవిధంగా మొక్కల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను ఉపాధి హామీ కూలీలతో తొలగింపజేయాలని సూచించారు. ఆయన వెంట ఏపీఓ శ్రీనయ్య, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.



చల్మెడలో మొక్కలకు నీళ్లు పోస్తున్న ఎంపీడీఓ

ఉపసర్పంచ్ చెక్‌పవర్ మార్పు

మునుగోడు : మండలంలోని ఇప్పర్తి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌కు ఉన్న చెక్ పవర్‌ను మరొక వార్డు సభ్యుడికి ఇచ్చారు. ఇప్పటివరకు ఆ గ్రామ సర్పంచ్ బొజ్జ సుజాత, ఉప సర్పంచ్ పుల్కరం సైదులుకు ఉమ్మడిగా చెక్ పవర్ ఉండేది. అయితే నెల రోజుల క్రితం ఉప సర్పంచ్‌పై పాలకవర్గ సభ్యులు అవిశ్వాసం పెట్టగా నెగ్గింది. శుక్రవారం గ్రామ పంచాయతీ పాలవ వర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి సైదులుకు ఉన్న చెక్ పవర్ తొలగించి ఏడో వార్డు సభ్యుడు వర్జాల రాంబాబుకు ఇస్తూ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, పంచాయతీ కార్యదర్శి లింగస్వామి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



ట్రోఫీ అందజేస్తున్న కర్నాటి విద్యాసాగర్

మర్రిగూడ : మండల కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. విజేతలకు శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్ షీల్డ్‌తోపాటు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి హైదరాబాద్‌కు చెందిన గౌస్ టీం, ద్వితీయ బహుమతి మర్రిగూడకు చెందిన వెంకన్న టీం గెలుచుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల యాదయ్య, బచ్చు శ్రీనివాస్, పందుల రాములుగౌడ్, వీరమళ్ల లోకేష్, కొలుకులపల్లి యాదయ్య, కొడాల అల్వాల్‌రెడ్డి, పగడాల రఘు, ఎండీ.గౌస్, రహీం, ఈదులకంటి భిక్షం, చెరుకు శ్రీరాములు, పగడాల నగేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి



నోట్‌పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

చిట్యాల : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని, లక్ష్య సాధనతో ముందుకు సాగాలని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. చిట్యాలలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పరీక్ష పే చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకుని పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. అనంతరం విద్యార్థులందరికీ నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. అంతకుముందు విద్యార్థులకు స్వచ్ఛ భారత్ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, రాష్ట్ర నాయకుడు శేపూరి రవీందర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాస శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, పట్టణ ప్రధానకార్యదర్శి గంజి గోవర్ధన్, కోళ్ళ స్వామి, పల్లపు బుద్ధుడు, కోరబోయిన లింగస్వామి, ఇమ్మడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్ క్యాన్సర్‌ను నయం చేయొచ్చు

నల్లగొండ టౌన్ : బ్లడ్ క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేయవచ్చని పీపుల్స్ సేవ్ పీపుల్స్ ప్రతినిధి ఎస్ఆర్ చిన్ని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మనిషిలో ఉన్న స్టెమ్ సెల్స్, బోన్ మారో(ఎముక మూలుగ) ద్వారా బ్లడ్ క్యాన్సర్ పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. దీని గురించి అవగాహన లేకపోవడం వల్ల అనేక మంది చనిపోతున్నారని అన్నారు. బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నవారిని కాపాడేందుకు సంస్థ పాటుపడుతోందన్నారు. ఇందుకు అవసరమైన స్టెమ్ సెల్స్ దానం చేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అమెరికాలో 15 బ్రాంచ్‌లు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రస్తుతం ఇండియాలో కూడా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. దీన్ని వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని, అపోహలు పడవద్దని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఆర్ఐ అర్జున్, డాక్టర్లు పుల్లారావు, అనితారాణి, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు కేంద్రం పరిశీలన

చిట్యాల : మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం మెప్మా పీడీ శ్రీపాద రామేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కేంద్రంలో పట్టణ ప్రజలంతా కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా ఇచ్చే అద్దాలను పొందాలన్నారు. అంతకుముందు ఆయన మున్సిపాలిటీ సీఆర్‌పీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు వీధి వ్యాపారులకు రుణాలు, స్త్రీనిధి రుణాలను అందజేయాలన్నారు. టీఎంసీ సరిత, ఆర్‌పీలు పాపయ్య, సైదిరెడ్డి, నర్సిరెడ్డి, సరిత, సుజాత, పర్వీన్, జ్యోతి పాల్గొన్నారు.

కంటి వెలుగులో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

రామగిరి(నల్లగొండ) : జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల కంటి వెలుగు శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షల కోసం వచ్చేవారికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎమ్.వెంకట్‌రెడ్డి, కె.శివరాణి పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయమే మేలు

మునుగోడు : పెరుగుతున్న పెట్టుబడులను అధిగవించేందుకు రైతులు రసాయన ఎరువుల వినియోగం మానుకుని సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తే ఎంతో మేలు కలుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గ్లోబల్ అగ్రి ఇన్నోవేటీవ్ రీసెర్చ్ ఫార్మా సంస్థ ఆధ్వర్యంలో ముద్రించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం మునుగోడులో ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నెల్లికంటి రాఘవేంద్ర, సభ్యులు బొల్లం సత్యం, నారపాక ఆంజనేయులు, నెల్లికంటి రమేష్‌యాదవ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నార్కట్‌పల్లి : ప్రభుత్వం గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హత కలిగిన పేదలకే ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య శుక్రవారం తహసీల్దార్ మురళీమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్కలపల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకే పంపిణీ చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో దండుగుల వెంకట్, శ్రీపతి వెంకటేష్, బక్కమ్మ, స్వప్న, రవి, వీరస్వామి, సత్తయ్య లక్ష్మమ్మ, వెంకటమ్మ, యశోద, సతీష్, యాదమ్మ, కుమార్ తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

పోస్ట్ డాక్టోరల్ సైంటిస్ట్‌గా నల్లగొండ వాసి ఎంపిక



మాలె శివరాంరెడ్డి

నల్లగొండ రూరల్ : పట్టణంలోని జీవీగూడెం రోడ్డులో నివాసం ఉండే మాలె శివరాంరెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టోరల్ సైంటిస్ట్‌గా ఎంపికయ్యారు. శివరాంరెడ్డి హెచ్‌సీయూలో స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో అప్టోమెట్రీ, విజన్ సైన్సెస్‌లో ప్రొఫెసర్ బీఆర్ షామన్న, భగవతి చక్రవర్తిల పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్లు అలెగ్జాండెరా, రస్సెల్ ఆధ్వర్యంలో హార్వర్డ్ మెడికల్ స్కూల్, షెపెన్స్ ఐ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేయడానికి పోస్ట్ డాక్టరల్ సైంటిస్ట్ అవకాశాన్ని శివరాంరెడ్డి అందుకున్నారు. ఇందులో వయస్సు సంబంధిత మాక్యులార్ డీజనరేషన్, రెటినాపై పరిశోధనలు చేస్తారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పరిశోధన కేంద్రంలో శివరాంరెడ్డికి అవకాశం లభించడంపై కుటుంబ సభ్యులు, ప్రొఫెసర్లు, స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ వేణుగంటి అభినందించారు. శివరాం తల్లిదండ్రులు లింగారెడ్డి–పద్మ తౌరగల్ గ్రామానికి చెందిన వారు.

ఎలక్ట్రీషియన్స్ డే వేడుకలు



జెండా ఎగురవేస్తున్న యూనియన్ నాయకులు

నకిరేకల్ : పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఎలక్ట్రీషియన్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మెయిన్ సెంటర్‌లో జెండా ఎగురవేశారు. బుద్దె వెంకటేశ్వర్లు, కొండ రాము, చౌగోని నాగయ్య, ఆకవరం సత్యనారాయణచారి, చౌగోని అంజయ్య, మల్లయ్య, దిండుగాల జానయ్య, నల్లా రామచంద్రయ్య, కొండ శేఖర్, ఆమనగంటి యాదగిరి, ధర్మరెడ్డి యాదగిరి, లింగిడి శంకర్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

కేతేపల్లి : కేంద్ర ప్రభుత్వం పత్తికి రూ.12వేల మద్దతు ధర ప్రకటించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కేతేపల్లిలో ప్రజాసంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, నాయకులు వి.సొడయ్య, పల్లయ్య, రాధిక, మణెమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.